
శ్రీ దుర్గా కవచం





సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



శ్రీ దుర్గా కవచం - భావార్థముతో -

ఈశ్వర ఉవాచ:

01. శృణుదేవి ప్రవక్ష్యామి కవచం సర్వ సిద్ధిదం।
పఠిత్వా పాఠయిత్వా చ నరో ముచ్యేత సంకటాత్॥

ఓ దేవీ! ఈ దుర్గా కవచం సర్వార్ధ సాధకం. ఎవరైతే ఈ కవచ స్తోత్రాన్ని పఠిస్తారో, లేదా ఇతరులచేత పఠింప చేస్తారో వారు దుఃఖములనుండి, బాధలనుండి శీఘ్రముగా ముక్తులౌతారు.

- - - === - - -

02. అజ్ఞాత్వా కవచందేవి దుర్గా మంత్రం చ యో జపేత్।
న చాప్నోతి ఫలం తస్య పరంచ నరకం వ్రజేత్॥

ఇంతకు ముందు ఈ కవచ స్తోత్రమును గురించి తెలియని వారు, ఈ కవచ స్తోత్రమును గురించి తెలుసుకుని " ఓం దుం దుర్గాయై నమః " అనే దుర్గా మంత్రముతో సహా నిత్యము పఠించినట్లయితే వారు నరక బాధలు నుండి విముక్తు లవుతారు.

- - - === - - -

03. ఉమాదేవి శిరః పాతు, లలాటే శూలధారిణీ।
చక్షుషీ ఖేచరీ పాతు కర్ణౌ చత్వరవాసినీ॥

ఉమాదేవి నా శిరో భాగమును, త్రిశూల ధారిణియైన దుర్గాదేవి నా ఫాల భాగమును, మాత వాహనుడైన సింహము నా నేత్రములను, ద్వార భాగమున వసించు మహాశక్తి నా కర్ణములను రక్షించుగాక.

- - - === - - -

04. సుగంధా నాసికం పాతు వదనం సర్వధారిణీ।
జిహ్వాంచ చండికా దేవీ గ్రీవాం సౌభద్రిక తథా

మంచి గంధము యొక్క వాసనను ఆఘ్రాణించడానికి ఇష్టపడే జగన్మాత నా నాసికను, ఈ సమస్త విశ్వమును ధరించే శక్తి నా ముఖమును, చండికా దేవి నా నాలుకను, సౌభాద్రికా దేవి నా మెడ భాగమును రక్షించుగాక.

- - - === - - -

05. అశోకవాసినీ చేతో ద్వౌ బాహూ వజ్రధారిణీ।
హృదయం లలితాదేవి ఉదరం సింహవాహినీ॥

అశోకవాసిని నా తెలివిని, జ్ఞానమును, వజ్రధారిణి నా రెండు హస్తములను, లలితా దేవి నా హృదయమును, సింహవాహిని నా ఉదర భాగమును రక్షించు గాక.

- - - === - - -

06. కటిం భగవతీ దేవీ ద్వావూరూ వింధ్యవాసినీ।
మహాబలా చ జంఘే ద్వే పాదౌ భూతలవాసినీ॥

భగవతీ దేవి నా కటి భాగాన్ని, వింధ్య వాసినీ దేవి నా ఊరువులను, మహాబల నా మోకాళ్ళను, సర్వ ప్రాణులలోనూ కొలువై వున్న దేవి నా పాదములను రక్షించుగాక.

- - - === - - -

07. ఏవం స్థితాసి దేవి త్వం త్రైలోక్యే రక్షణాత్మికా।
రక్ష మాం సర్వగాత్రేషు దుర్గేదేవి నమోస్తుఽ తే॥

మూడులోకములోనూ వ్యాపించి ఉన్న దుర్గాదేవి నా శరీరములోని అన్ని భాగములను రక్షించుగాక. అమ్మలకు అమ్మ అయిన శ్రీ దుర్గా దేవికి శిరసువంచి నమస్కరిస్తున్నాను.

- - - === - - -

- - ఇతి శ్రీ కుబ్జికాతంత్రే " దుర్గా కవచం " సంపూర్ణమ్ - -

- - - === - - -

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



Kiron Type Institute